ChimataMusic.com

# కిన్నెరసాని వచ్చిందమ్మ వెన్నెల పైటేసి..

**చిత్రం: సితార (1984)**

**పాడినవారు: S P బాలు, S P శైలజ**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

తనననన తనననన..

తనననన తనననన..

తనననన.. తనననన.. తనననన

చమకు చమకు జింజిన జింజిన..

చమకు చమకు జిన్న జిన్న జిన్న..

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..

జమకు జమకు జింజిన జింజిన..

జమకు జమకు జిన్న జిన్న జిన్న..

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..

విశ్వనాధ కవితై.. అది విరుల తేనెచినుకై..

కూనలమ్మ కులుకై.. అది కూచిపూడి నడకై!!

పచ్చని చేలా.. తనననన..

పావడగట్టి.. తనననన..

పచ్చని చేలా పావడ గట్టి..

కొండమల్లెలే కొప్పునబెట్టి

వచ్చే దొరసానీ.. మా వన్నెల కిన్నెరసాని॥

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..

## చరణం 1:

ఎండల కన్నే సోకని రాణి..

పల్లెకు రాణి పల్లవపాణి..

కోటను విడిచీ.. పేటను విడిచీ..

కోటను విడిచీ.. పేటను విడిచి..

కన్నులా గంగా పొంగే వేళ..

నదిలా తానే సాగే వేళ..

రాగాల రాదారి పూదారి ఔతుంటే॥

ఆ రాగాల రాదారి పూదారి ఔతుంటే॥

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి॥

## చరణం 2:

మాగాణమ్మా చీరలు నేసే..

మలిసందెమ్మ కుంకుమ పూసే..

మువ్వులబొమ్మా ముద్దులగుమ్మా..

మువ్వులబొమ్మా ముద్దులగుమ్మా..

గడపా దాటి నడిచే వేళ..

అదుపే విడిచీ ఎగిరే వేళ..

వయ్యారి అందాలు గోదారి చూస్తుంటే!!

ఈ వయ్యారి అందాలు గోదారి చూస్తుంటే!!

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..

కిన్నెరసాని వచ్చిందమ్మా వెన్నెల పైటేసి..

విశ్వనాధ కవితై.. అది విరుల తేనెచినుకై..

కూనలమ్మ కులుకై.. అది కూచిపూడి నడకై..

పచ్చని చేలా.. తనననన..

పావడగట్టి.. తనననన..

ఒయ్.. పచ్చని చేలా పావడ గట్టి..

కొండమల్లెలే.. కొప్పునబెట్టి

వచ్చే దొరసానీ.. మా వన్నెల కిన్నెరసాని..

వచ్చే దొరసానీ.. మా వన్నెల కిన్నెరసాని!!